జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి


శనివారం | 21 | ఫిబ్రవరి | 2026 | పేజీలు: 9






### రాష్ట్ర స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు

2



అధికారుల నిఘా లోపం

హోటల్ యజమానులకు వరం

అసాంఘిక కార్యకలాపాలకు

అడ్డాగా మారుతున్న వైనం

పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న

హోటళ్లు, లాడ్జిలు

# ఓయోలను తలపిస్తున్న లాడ్జిలు







6



### వెన్నెముక శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

అత్యాధునిక పద్ధతులతో వైకల్య సవరణ

స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ

8



2

### అగ్నివీర్ పరీక్షలకు యువతకు

90 రోజుల ఉచిత శిక్షణ

ప్రారంభోత్సవానికే

# పరిమితమా..?

నాచుపల్లిలో నిరుపయోగంగా గ్రంథాలయం



మూడేళ్లుగా తాళం... లక్షల ప్రజాధనం వృథా...

అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

వినియోగంలోకి తేవాలని డిమాండ్

9

# బీసీలను మోసం చేస్తూ ఎన్నికలకా?

- 42% బీసీ రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి
- బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ధర్నా
- బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్




**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఎంపీ శ్రీ ఆర్ కృష్ణయ్య, బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ అరుణ్ కుమార్ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ముట్టడి, ధర్నా నిరసన కార్యక్రమాన్ని బీసీ సంఘాల నాయకులు చేపట్టారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం ,బీసీ య-ువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాబోవు ఎంపిటీసీ జెడ్పిటిసి ఎన్నికలను 42% బీసీ రిజర్వేషన్లు పెంచిన తర్వాతే ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బీసీల రిజర్వేషన్లు 42% పెంచుతాం అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీని విస్మరించి గ్రామపంచాయతీ, మున్సిపల్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది. అయినప్పటికీ కూడా బీసీ వాదం బలంగా ఉన్నందున గ్రామపంచాయతీ ఎన్నికల్లో, మున్సిపాలిటీ ఎన్నికల్లో బీసీలు సత్తా చాటారు. అత్యధికంగా బీసీలు గ్రామ సర్పంచ్ లుగా, మున్సిపల్ కార్పొరేటర్ లుగా కౌన్సిలర్ లుగా గెలుపొందడం జరిగింది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసినటువంటి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మాధవరెడ్డినీ మున్సిపల్ ఎన్నికల్లో నిలబెట్టినప్పుడు బీసీలు అంతా కలిసి చిత్తుగా ఓడించారు. కాబట్టి ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రాబోయే ఎంపిటిసి,జడ్పిటిసి ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీ మేరకు 42 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేసి ఎన్నికల్లోకి వెళ్లాలని బీసీ సంఘాలు,కుల సంఘాలు ముక్తకంఠంతో కోరుతున్నాయి. తెలంగాణ జనాభాలో మెజారిటీగా ఉన్న బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహించడం అంటే ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే, సామాజిక న్యాయాన్ని తుంగలో తొక్కడమే అని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వశీ రిజర్వేషన్లు పెంచకుండా ఉన్న రిజర్వేషన్లు తగ్గిస్తూ ఎన్నికలు నిర్వహిస్తే మాత్రం రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలు, కుల సంఘాలు, మేధావులు, కళాకారులు అందర్నీ కలుపుకొని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి ప్రభుత్వం గద్దె దిగే వరకు పోరాడుతామని,ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు నల్లగొనీ శ్రీనివాస్, ఉమామహేశ్వర్, లింగంపల్లి శ్రీనివాస్, అంజాద్, పయ్యావుల మహేష్, బెల్లం నరేందర్, గున్నాల కన్నాంబ, నరాల శ్రీకాంత్, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ



**ముస్తాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముస్తాబాద్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి పేద మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తీసుకువచ్చిన గొప్ప పథకం ఇదని, అర్హులైన మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉజ్వల యోజన ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు సురక్షితమైన వంట ఇంధనం అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సౌల్ల క్రాంతికుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లారం సంతోష్ రెడ్డి, జిల్లా కార్యదర్శి మీస సంజీవ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, జిల్లా కౌన్సిల్ సభ్యుడు మెరుగు అంజా గౌడ్, సరోజా ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు, బిజెపి నాయకులు శ్రీనివాసరావు, మెంగని మహేందర్, పున్నం అనిల్, రాంగోపాల్, కళ్యాణ్, స్థానిక ఉపసర్పంచ్ విజయ్, వార్డు సభ్యులు వేణుగోపాల్, సంజీవ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఆరోగ్య సంరక్షనే లక్ష్యం



**శంకరపట్నం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం నూతన గ్రామపంచాయతీలో గుడాటిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున మహిళా ఆరోగ్య సంరక్షణే సభ లక్షమని ఇన్చార్జ్ సిడిపిఓ ( శ్రీలత ) అన్నారు. సభలో ఆమె మాట్లాడుతూ, గర్భిణీలు, బాలింతలు, ఐదేళ్ల లోపు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అంగన్వాడి సేవలన సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనూష, భాస్కర్, ఉప సర్పంచ్ సుభాష్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ,మామిడి గణపతి, ,కుంట రమా. కొంపెల్లి ప్రమీల, ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పద్మ, కొంపల్లి లక్ష్మి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస్, సునీత పాల్గొన్నారు

## యుబిఐ ఏటీఎం నిరంతరం సేవలు బ్యాంకు మేనేజర్ శ్యామ్ కుమార్




**ధర్మారం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

మండలంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సింగాపూర్ శాఖ బ్రాంచ్ లో ఏటీఎం సేవలు వినియోగదారులకు నిరంతరం అందుబాటులో ఉంటాయని బ్యాంకు మేనేజర్ శ్యామ్ కుమార్ తెలిపారు. ఖాతాదారులు 24 గంటల పాటు ఎటువంటి అంతరాయం లేకుండా నగదు ఉపసంహరణ,బ్యాలెన్స్ చెక్, మినీ స్టేట్మెంట్ వంటి సేవలను పొందవచ్చని ఆయన వివరించారు .ప్రస్తుతం ఏటీఎంలో తగినంత నగదు నిల్వ ఉంచడం జరుగుతోందని, సాంకేతిక సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక సిబ్బంది సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.పండుగలు, సెలవుదినాలు వంటి సందర్భాల్లో కూడా ఏటీఎం సేవలు నిరంతరంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఖాతాదారులు ఏవైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే శాఖను సంప్రదించాలని మేనేజర్ సూచించారు. వినియోగదారుల సౌకర్యమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## వాహనం బోల్తా డ్రైవర్ కు గాయాలు

**శంకరపట్నం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం నుంచి ముత్తారం వైపు వెళ్తున్న సీడ్స్ కంపెనీకి చెందిన బొలెరో కార్ మార్గ మధ్యశీలో మక్త గ్రామం సమీపాన వాహనం అదుపు తప్పడంతో పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయిని స్థానికులు తెలిపారు సీడ్స్ కంపెనీ చెందిన యజమాన్యం బోల్తా పడ్డ వాహనాన్ని క్రేన్ సహాయంతో బయటికి తీయడం జరిగింది.



## పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ

**శంకరపట్నం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మం డలం ధర్మారం ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ చింతి రెడ్డి పద్మ, ఉపసర్పంచ్ ఎల్కపల్లి(కనకం) నాగేశ్వరిలు శ్రీకారం చుట్టారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో ఈ మేరకు వార్డు సభ్యులతో కలిసి పనులను ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు గతంలో అమ్మబడి కార్యక్రమం లో టాయిలెట్లు డ్రింకింగ్ వాటర్, ఫ్యాన్లు తదితర మౌలిక వసతులు కల్పించారు. పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మించేందుకు నూతన పాలకవర్గం ఎన్నికయ్యాక ఇటీవల ప్రభుత్వం మళ్లీ నిధులు కేటాయించడం తో పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వీర ప్రతాప్, వార్డు మెంబర్ దేవునూరి రేణుక, శంకర్, మల్లేష్ ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఫాల్గుణ మాసం తదియ సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు

### అమ్మ వారికి ముడుపులు సమర్పణ

**జగిత్యాల, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

జగిత్యాల పట్టణం లోని చింతకుంట సమీపంలో కొలువై ఉన్న శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి వారి అధ్వర్యంలో 2026 ఫిబ్రవరి20 ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం శుక్రవారం తదియ పర్వదినం పురస్కరించుకొని పట్టణములోని మాతలు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి





వారికి అమ్మ వారి శేష వస్త్రం మరియు అమ్మ వారి ప్రసాదం తాంబూలం ప్రసాదం ఆలయ పూజారి ఆశీర్వచనములతో బహుకరించారు.తదుపరి అమ్మ వారికి ముడుపులు కట్టారు అనంతరం శ్రీ జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ, తిరు సాయి రచించిన నాలోమహాభారతం పుస్తకం ఉచిత పంపిణి చేసారు. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వొడ్నాల లత, వడ్లగట్ట స్వాతి, విజయ, నీరజ, రుచిత, చైతన్య, హర్షిణి, గంగవ్వ.అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి ఆలయంలో పెద్ద పట్నం



**ఎండపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

పైడిపల్లి గ్రామంలోనీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం రోజున పెద్దపట్నంకు పలువురు గ్రామాల సర్పంచ్‌లు హాజరై.ఆ మల్లికార్జునుని దీవెనలు పైడిపల్లి గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ మల్లికార్జున స్వామిని వేడుకున్నారు,ఈ కార్యక్రమంలో గొడిశెలపేట్ సర్పంచ్ కందికట్ల అమృత రాజేశం,అలాగే మొక్కట్రావుపేట్ సర్పంచ్ కుశ లక్ష్మణ్,8వ వార్డు సభ్యులు సంఘ పెద్దిరాజు,పెద్ద గొల్ల సంఘ శ్రీనివాస్,యాదవ సంగం అధ్యక్షుడు నక్క సత్తయ్య,కనవేని తిరుపతి, ఐలవేణి కుమార్,ముద్దం సాయికిరణ్,ముద్దం సాగర్,కనవేణి రాజేందర్,సంఘ కుమార్,సల్ల చందు, అలిశెట్టి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాశం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**మేడిపల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

ఆటలలో గెలుపు ఓటములు సహజం అని గెలిచిన ఓడిన క్రీడాకారులు సమానంగా తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కల్వకోట గ్రామంలో నిర్వహిస్తున్న ఉమ్మడి మేడిపల్లి మండలం క్రికెట్ ప్రిమియార్ లీగ్ ను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. విప్ మాట్లాడుతూ క్రీడాకారుల ఆటలు ఆడటం వలన జీవితంలో వచ్చే ఆటుపోట్లను ధైర్యంగా తట్టుకుంటారని అన్నారు. అలాగే ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతనికి వెళ్ళడం వలన స్నేహభావం పెరుగుతుందని అన్నారు.వేములవాడ , కోరుట్ల ప్రాంతంలలో క్రీడాకారులకు 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి ఎమ్మార్వో మునీందర్, ఎంపీడీవో అంజుమ, ఏఎంసి చైర్మన్ మాదం వినోద్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి, భీమరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మేడిపల్లి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు గుగ్గిల రమేష్, మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, వివిధ గ్రామ సర్పంచులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# 24న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఫిబ్రవరి 24న జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సాక్సెస్ ప్రాజెక్టు ఎల్ఎల్‌పి సంస్థలో మొత్తం 51 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇందులో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 50, మార్కెటింగ్ మేనేజర్ పోస్టు ఒకటి ఉన్నట్లు వెల్లడించారు. మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఎంబీఏ అర్హత కలిగిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చుని, మార్కెటింగ్ మేనేజర్ పోస్టుకు ఇంటర్ లేదా డిగ్రీ విద్యార్హత ఉండాలని తెలిపారు. అభ్యర్థుల వయస్సు 18 నుంచి 36 సంవత్సరాల మధ్య ఉండాలని సూచించారు. ఫిబ్రవరి 24న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి నూతన కలెక్టర్ భవన సముదాయంలోని మొదటి అంతస్తు, రూమ్ నెంబర్ 233లో నిర్వహించే జాబ్ మేళాకు అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్ల జిరాక్స్ ప్రతులతో హాజరై నమోదు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8985336947, 8121262441 నంబర్లను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి కల్పనాధికారి పేర్కొన్నారు.

# చాత్తాద శ్రీవైష్ణవ సంఘం జిల్లా శాఖకు నూతన కమిటీ ఎన్నిక

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



చాత్తాద శ్రీవైష్ణవ సంఘం పెద్దపల్లి జిల్లా శాఖకు 2026-2028 సంవత్సరాల కాలానికి నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారి కృష్ణ దాస్యం ఆధ్వర్యంలో ప్రశాంత వాతావరణంలో జరిగిన సమావేశంలో సభ్యుల సమక్షంలోనే పదవుల భర్తీ చేపట్టారు. జిల్లా అధ్యక్షుడిగా కొండపలకల నరేష్, ప్రధాన కార్యదర్శిగా బండవరం శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా బండవరం నరసింహామూర్తి, ఉపాధ్యక్షురాలిగా నేరేడుకొమ్మ సౌమ్య బాధ్యతలు స్వీకరించనున్నారు. సహాయ కార్యదర్శిగా ముప్పవరం వేణు, ఆర్థిక కార్యదర్శిగా త్రిదండపాణి శ్రీనివాస స్వామి, సాంప్రదాయ కార్యదర్శిగా బండవరం శ్రీనివాస్ ఎంపికయ్యారు. ప్రచార కార్యదర్శిగా నేరేడుకొమ్మ వెంకన్నను ఎన్నుకోగా, కార్యవర్గ సభ్యులుగా నేరేడుకొమ్మ అభిలాష్, బండవరం నవీన్, తిరునగరి నిరంజన్‌లను నియమించారు. అధ్యక్షుడిగా గరిమిల్ల శ్రీనివాస్, సలహాదారులుగా బండవరం సుమన్, సింహాచలం రత్నాకర్, గరిమిల్ల వెంకటేశ్వర్లు, బండవరం సత్యనారాయణలను నియమించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కృష్ణ దాస్యం మాట్లాడుతూ సంఘ అభివృద్ధి, ఆధ్యాత్మిక పరిరక్షణ, సంప్రదాయాల ప్రాచుర్యానికి నూతన కమిటీ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

# విజిలెన్స్ అధికారుల మెరుపు దాడులు

## ఇసుక మాఫియాపై వరుస ఫిర్యాదులతో ఆకస్మిక దాడులు




**కథలాపూర్, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**

కథలాపూర్ మండలంలో అనధికారికంగా ఇసుక రవాణా, నిల్వలు నిర్వహిస్తున్న మాఫియాపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ అధికారులు అర్ధరాత్రి మెరుపు దాడులు నిర్వహించారు. మండలంలోని బొమ్మెన, తకళ్ళపెల్లి శివారుల్లో గురువారం అర్ధరాత్రి పదహారు మంది సిబ్బందితో బృందాలుగా ఏర్పడి ఒకేసారి చేపట్టిన ఈ మెరుపు దాడుల్లో అనుమతులు లేకుండా తరలిస్తున్న జగిత్యాలకు చెందిన ట్రిపర్, ఆర్మూర్ పట్టణానికి చెందిన 2ఇసుక లారీలు, బొమ్మెనకు చెందిన 2జేసిబిలను అధికారులు స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. సంబంధిత పత్రాలు చూపించలేకపోయిన డ్రైవర్లు, యజమానులపై కేసులు నమోదు చేశారు. రాత్రి వేళల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న అక్రమ రవాణాపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ దాడులు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వానికి భారీ ఆదాయ నష్టం కలుగుతోందని, పర్యా వరణానికి హాని కలుగుతోందని పేర్కొ న్నారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాడుల్లో విజిలెన్స్ అధికారులు ప్రశాంత్ రావు, వరుణ్ ప్రసాద్, నరేందర్, మైనింగ్ అధికారులు వెంకటరెడ్డి ఉన్నారు.

# ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో వివరణ ఇవ్వాలి

**వేములవాడ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి, చల్మెడ. లక్ష్మినరసింహారావు నివాసంలో , బీఆర్ఎస్ పార్టీ పట్టణశాఖఆధ్వర్యంలోప్రెస్మీట్. బిఆర్ఎస్ సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ మాట్లాడుతూ రోడ్ల వెడల్పు విషయంలో నిర్వాసితులకు బద్ది పోచమ్మ ఆలయ విస్తరణలో గజానికి 30వేయిలు ఇస్తే గుడి ముందు భూములు కోల్పోయిన వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం ఆయిన గజానికి 30వేయిలు ఇవ్వకుండా 11వేయిలు, 22వేయిలు, 50వేయిలు ఇచ్చి ఓట్లు వేసిన వారికి ఈ ప్రభుత్వం అన్యాయం చేశారని గుర్తు చేశారు. గత సంవత్సరం జూన్ లో కూల్చిన మట్టిన తీయకుండా 9నెలల నుండి రోడ్ల వెడల్పు పూర్తి చేయకుండా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. పట్టణ ఆభీవృద్ధి కానీ పట్టణ ప్రజలకు కానీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఏమి అభివృద్ధి చేశారో ప్రజలకు వివరణ ఇవ్వాలి.. బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి లక్ష్మీనరసింహారావు సబ్జెక్ట్ లేకుండా మాట్లాడరని ఆయనపై ఆరోపణలు చేస్తే ఊరుకోము... గతంలో చిరువ్యాపారుల తరుపునా దేవస్థానం మూసివేస్తే వారి ఆర్థికంగా నష్టపోతారు వారి జీవన విధానం పోట్ట కోట్టోద్దు ఆనీ చెల్మెడ గారు రిక్వెస్ట్ చేశారు కానీ ప్రభుత్వ విప్ ఓంటెత్తు పోకడలకు వెళ్లి పట్టణ చిరువ్యాపారులకు నష్టం చేయడం జరిగిందని గుర్తు చేశారు..పైగా శివరాత్రి కి రాజన్న భక్తులకు దర్శనం కల్పిస్తానని గుడి తెరవకుండా రాజన్న భక్తులను మోసం చేసి వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించరని విజయ్ మండిపడ్డారు.రెండోవ బ్రిడ్జి 40శాతం పూర్తైన నాడు ఆనేక సార్లు పరిశీలించి నేడు అధికారంలోకి వచ్చి సుమారు రెండేళ్ల నర ఆయిన ఇంకా పనుల జాప్యం జరుగుతుంది ఎందుకో విప్, చెప్పలన్నారు.కేవలం వార్డుకు 5 చోప్పున ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి రెండోవ విడత పేరుతో



పట్టణఓట్లు దండుకున్నారనీ మండిపడ్డారు.పార్వతిపురం దగ్గర డబుల్ బెడ్రూంలు నాణ్యత లేవని విమర్శలు చేసి 144 మందికి స్లాబ్లు వేస్తే మీరు పూర్తి చేసి ఇస్తున్నారే తప్ప మీరు కోత్తగా కట్టింది ఏదిలేదనీ ఆన్నారు పట్టణ అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది శూన్యం ఆన్నారు.మేము మొదలు పెట్టిన పనులు మీనీ పార్క్,విటిడిఏ ద్వారా మేము 5కోట్ల 50లక్షలు కేటాయించి తెలంగాణ చౌక్ నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ఇరువైపుల డ్రైనేజీలు పూర్తి చేస్తే డబుల్ బిట్ రోడ్డు ఇన్ని రోజులు ఎందుకు ఆగిందో చెప్పాలన్నారు. మీ పార్టి సామాజిక సమతుల్యత పాటించలేదని మీ పార్టీలో దళితులకు 5గురు కౌన్సిలర్లు గెలిస్తే వారి వైస్ చైర్మెన్ కు అర్హులు కదా ఆనీ విజయ్ ప్రశ్నించారు.గుడి చెరువులో మూరికినీరు కలవకుండా మేము గతంలో 3కోట్లతోని టెండర్ ప్రక్రియ పూర్తయిన ఇంకా 3కోట్ల 80లక్షలు తెచ్చామని ఆనీ కాగితాల వరకే మిగిలాయని నిమ్మశెట్టి విజయ్ ఆన్నారు నాయకులు అలోచించి, మాట్లాడటం నేర్చుకోండి... బీఆర్ఎస్ పార్టీ బీఫాం పై గెలిచిన కౌన్సిలర్ మీ పార్టీలోకి ఎలా తీసుకుంటరు... సాక్షాత్తు శాసనం ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యే గా విప్ గా ఉన్న ఆది శ్రీనివాస్ గారు ఇతర పార్టి ద్వారా ఎన్నికైన వ్యక్తికి వైస్ చైర్మన్ ఇచ్చి రాజ్యాంగాన్ని ఆపహస్యం చేశారని నిమ్మశెట్టి విజయ్ విమర్శించారు. అభివృద్ధి అంశం మాతో దమ్ముంటే డిబేట్ పెట్టండి... ప్రజలకు వివరించండి.. కానీ ఆబద్దాలతో కాలక్షేపం చేస్తే ప్రజలు బుద్ధి చెప్తరన్నారు . దళిత సామజిక వర్గానికి అన్యాయం చేశారు ఆది శ్రీనివాస్.. ఒకే వర్గానికి పదవులు ఇచ్చారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గతంలో ఎన్ని పార్టీలు మారారో, ఎన్ని కండువాలు కప్పుకున్నారో ప్రజలందరికి తెలుసు... కాంగ్రెస్ నాయకులు ఏడుస్తున్నారు.. ఆది శ్రీనివాస్ మోసం చేసారని... ఆది గమనించామని కోరుతున్నాం. కాంగ్రెస్ లో కుమ్ములాటలు ఎక్కువైయ్యాయి.. నిన్న మాట్లాడిన మున్సిపల్ చైర్మన్ పుల్కశీ రాజు,వైస్ చైర్మన్ నరాల శేఖర్ కూడా గతంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారే...ఆనీ గుర్తుంచుకోవాలన్నారు . ఈ కార్యక్రమంలో వెంగళ శ్రీకాంత్ గౌడ్,వాసాల శ్రీనివాస్,సిరిగిరి చందు,గోలి మహేష్,కందుల క్రాంతికుమార్,జోగిని శంకర్,గుడిసె సదానందం,వెంకట్ రెడ్డి,రేగుల రాజేశం,నిమ్మశెట్టి రాజు,సినియర్ నాయకులు సత్యనారాయణ రెడ్డి,కమలాకర్ రెడ్డి,రాధకిషన్ రావు,రాంబాబు,గోస్కుల నర్సయ్య,మామీండ్ల కనకయ్య,చందనం శ్రీనివాస్, ప్రేమ్ చారీ,ఉమర్,మీర్యాల సంతోష్,పోతు ఆనీల్, రఫీ ,అల్లాడి శ్రీనివాస్,బోల్లం దేవరాజు ,ఆసద్,రాజు,శివరాజ్, నాయకుల,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండాపూర్ ఇసుక రీచ్ వద్ద ఘోరం

- అధికారుల నిర్లక్ష్యానికి బలైపోయిన మరో ప్రాణం
- గ్రామస్తుల మొర ఆలకించని వైనం..
- నిజామాబాద్ వ్యక్తి దుర్మరణం..
- అధికారుల అండతోనే ఇసుక రవాణా
- ట్రాక్టర్ కింద పడి నిజామాబాద్ గ్రామానికి చెందిన రవి గౌడ్ మృతి
- తహసీల్దార్ తీరుపై స్థానికుల ఫైర్



**కోనరావుపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

అధికారుల మొండి వైఖరి, నిబంధనలకు విరుద్ధంగా ఇస్తున్న అనుమతులు నేడు ఒక నిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. కోనరావుపేట మండలం కొండాపూర్ ఇసుక రీచ్ నుంచి ఇసుక రవాణాకు అనుమతి ఇవ్వడం స్థానికంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మండలంలోనీ నిజామాబాద్ గ్రామానికి చెందిన తాళ్లపల్లి రవి గౌడ్(46)స్థానికంగా శోభన్ అనే వ్యక్తి ట్రాక్టర్ పై డ్రైవర్,కూలీగా పనిచేస్తున్నాడు. శుక్రవారం సమయం దాటిన తర్వాత ఇసుక ట్రాక్టర్ ను వాగులోకి అనుమతించిడంతో ట్రాక్టర్ కింద పడి రవి గౌడ్ తీవ్రగాయల పాలయ్యాడు.మిగతా డ్రైవర్లు రవిని సిరిసిల్ల హాస్పిటల్ కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఇంటి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం వీధిన పడింది. గత కొన్ని రోజులుగా కొండాపూర్ ఇసుక రీచ్ నుంచి వేరే గ్రామాలకు రవాణా చేయవద్దని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు అధికారులకు మొరపెట్టుకుంటూనే ఉన్నారు. అయినప్పటికీ, ఉన్నతాది, కారుల అండదండలతో వేరే ప్రాంతాల వారికి అనుమతులు మంజూరు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మా గ్రామానికి చెందిన ఇసుకను అడ్డగోలుగా తరలిస్తూ మా ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు అని గ్రామస్తులు మండిపడుతున్నారు. ఎవరి స్వార్థం కోసం, ఏ అధికారుల అండతో ఈ రవాణా సాగుతోందని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారకులైన వారిపై, బాధ్యతా రాహిత్యంగా వ్యవహరించిన తహసీల్దార్ మరియు సంబంధిత అధికారులపై తక్షణమే విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని, ఇసుక రవాణాను తక్షణమే నిలిపివేయాలని గ్రామస్తులు మరణించిన బాధితులు పట్టుబడుతున్నారు. మండలంలోని కొందరు అధికార పార్టీ నాయకులు అధికారుల అండదండలతో ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారని,దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## గాజుల రాజమల్లు గెలుపుతో మొక్కు తీర్చిన నిట్టూరి అనిల్

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



రెండో వార్డు కౌన్సిలర్‌గా గాజుల రాజమల్లు విజయం సాధించడంతో సుల్తానాబాద్‌కు చెందిన నిట్టూరి అనిల్ పెట్టుకున్న మొక్కును శుక్రవారం భక్తిశ్రద్ధలతో తీర్చుకున్నారు. గెలిస్తే కొండగట్టు అంజన్న దేవాలయంలో నూటికి నూరు కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్న ఆయన, కుటుంబ సభ్యులు, మిత్రులతో కలిసి కొండగట్టు అంజన్న దేవాలయంను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంజన్న స్వామివారి సన్నిధిలో నూటి కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించిన నిట్టూరి అనిల్ మాట్లాడుతూ, రెండో వార్డు ప్రజలు గాజుల రాజమల్లుపై ఉంచిన విశ్వాసం వృథా కాలేదని అన్నారు. ఆయన విజయం తమకు అపార ఆనందాన్ని కలిగించిందని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులు, అంజన్న దీవెనలతో గాజుల రాజమల్లు రెండో వార్డును అభివృద్ధి పథంలో ముందుకు నడిపించాలని ఆకాంక్షించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసి వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు.

## మరణానంతరం మహోన్నత సేవ

**రామగిరి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



మండలం సెంటినరీ కాలనీ కు చెందిన విశ్రాంత సింగరేణి ఉద్యోగి బింగి అశోక్ కుమార్ (63) గుండెపోటుతో గురువారం రాత్రి కన్నుమూశారు. కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్నప్పటికీ సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ ఆయన నేత్రాలను దానం చేయాలని భార్య బింగి రాజకుమారి, కుమారులు బింగి శ్రావణ్ కుమార్, సంతోష్ కుమార్, తల్లి బింగి వెంకమ్మ, సోదరుడు బింగి మల్లేష్ ముందుకు వచ్చారు. సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్ లింగమూర్తి సహకారంతో ఎల్.వి. ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించగా, ఈ దానంతో ఇద్దరు అంధుల జీవితాల్లో వెలుగును అందించనున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఈ సేవాభావాన్ని సదాశయ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రావణ్ కుమార్, గౌరవ అధ్యక్షుడు సాన రామకృష్ణ రెడ్డి, గౌరవ సలహాదారులు నూక రమేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు వెల్దె కవిత, జిల్లా అధ్యక్షుడు లగిశెట్టి చంద్రమౌళి, లయన్స్ క్లబ్ సీఎన్‌సీ డైరెక్టర్ వెంకటరమణ రెడ్డి, అధ్యక్షులు మారుతి, సారయ్య, సమ్మయ్య తదితరులు ప్రశంసించారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా వైకే ఫౌండేషన్


### రూ30 వేల విలువైన పెళ్లి బోల్లు అందజేత

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



సుల్తానాబాద్ మండలం ఐతరాజుపల్లి గ్రామానికి చెందిన పేద కుటుంబానికి వై కే ఫౌండేషన్ చే.యూతనందించింది. గ్రామానికి చెందిన దండవేణి శాంత కుమార్తె దండవేణి సంధ్య వివాహం ఈ నెల 25న జరగనున్న నేపథ్యంలో కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఐతరాజుపల్లి యువనాయకుడు, వై కే ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడ్డి సాయికిషోర్ గౌడ్ స్పందించారు. తన చొరవతో వై కే ఫౌండేషన్‌ను సంప్రదించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.30 వేల విలువైన పెళ్లి బోల్లు ఆ కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా మడ్డి సాయికిషోర్ గౌడ్ మాట్లాడుతూ పేదింటి ఆడబిడ్డ వివాహానికి సహాయం చేయడం తాను పొందిన అదృష్టంగా భావిస్తున్నాన్నారు. తాను విజ్ఞప్తి చేసిన వెంటనే స్పందించి అండగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక బాధ్యతగా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. పెళ్లి బోల్లు అందుకున్న వధువు కుటుంబ సభ్యులు సాయికిషోర్ గౌడ్‌తో పాటు ఫౌండేషన్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక వార్డు సభ్యులు దాసరి రమ్య రెడ్డి, కొత్తూరి నవతా సత్యనారాయణ, ఐతరాజుపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈర్ల మల్లయ్య, కల్వల కనుకయ్య, గ్రామస్తులు దండవేణి స్వామి, సతీష్, యువకులు అరవింద్, అమరేందర్, నవీన్, శ్రీకాంత్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

వేములవాడ నియోజకవర్గ పరిధిలోని రుద్రంగి మండల కేంద్రానికి చెందిన పుట్కపు రశ్మిత కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 3 లక్షలు రూపాయలు, మోరాయిపల్లి గ్రామనికి చెందిన పల్లె హార్దిక్ 2 లక్షల 50 వేలు ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు.. కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## దమ్మన్నపేట గ్రామంలో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం



**గంభీరావుపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

గంభీరావుపేటమండలంలోని దమ్మన్నపేట గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శుక్రవారం మూడు రోజులలో భాగంగా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాన్ని ఎన్ ఎస్ ఎస్ పి ఓ. పాక ధర్మపురి మరియు జంతు శాస్త్ర విభాగ అధ్యాపకులు డాక్టర్. కేవీ. బిక్షమయ్య ఆధ్వర్యంలో, దమ్మన్నపేట గ్రామ సర్పంచ్ దుంపల చంద్రశేఖర్ రెడ్డి గారి సమక్షంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. దీనిలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామంలోని వివిధ పరిసర ప్రాంతాలలో ఉన్న చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేశారు . అదేవిధంగా కళాశాల ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్. వై. ఆంజనేయులు మనం త్రాగే నీళ్లల్లో ఆల్కనైజ్డ్,నేచర్ ఆల్కనైజేడ్ ఎలా గుర్తించాలో పీహెచ్ ఇండికేటర్ ద్వారా మనం తాగే నీటి స్వచ్ఛత గురించి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు అవగాహన కలిగించారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచి దుంపల చంద్రశేఖర్ రెడ్డి,ఉపసర్పంచి హమీద్ ఫాషా, గ్రామ వార్డు మెంబర్లు,కళాశాల సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందబోతున్న ప్రధానోపాధ్యాయునికి సన్మానం



**వేములవాడ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

చందుర్తిమండలం సనుగుల ఉన్నత పాఠశాల లో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్గల్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విదులు నిర్వహిస్తున్న గుర్రం కృష్ణారెడ్డి ఈ నెలలో పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా కాంప్లెక్స్ సమావేశంలో మండల విద్యాధికారి, ఉపాధ్యాయులు సంయుక్తంగా సన్మానించారు. మండల విద్యాధికారి వినయ కుమార్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలం ఉపాధ్యాయులుగా పనిచేసి విద్యాభోదనలో విశిష్ట సేవలు అందించి ఎంతో మంది విద్యార్థుల జీవితాలు తీర్చిదిద్ది ఆదర్శ ఉపాధ్యాయులుగా, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా జిల్లా స్థాయిలో సన్మానం పొందారని అన్నారు. ఉపాధ్యాయులు గుర్రం మల్లారెడ్డి, వంగ తిరుపతి తాటికొండ సంజీవ్ ,ఎడ్ల కిషన్ కటుకూరి ముఖేష్, పుప్పాల శ్రీనివాస చారి,అనిల్ రావు,శ్రీనివాస్, గంగాధర రమేష్, వేముల సుజాత ఎలగేటి శ్రీలత, శ్యామల, శ్రీలత, నాగమణి పాల్గొన్నారు.

# ఓయోలను తలపిస్తున్న లాడ్జిలు

**అధికారుల నిఘాలోపం**

**హోటల్ యజమానులకు వరం**

**అసాంఘిక కార్యకలాపాలకు**

**అడ్డాగా మారుతున్న వైనం**

**పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న**

**హోటళ్లు, లాడ్జిలు**




**హుజురాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

సుదూర ప్రాంతాల నుంచి వివిధ పనుల నిమిత్తం హుజురాబాద్‌కు వచ్చే ప్రయాణికులకు ఆశ్రయం కల్పించాల్సిన లాడ్జీలు, హోటళ్లు నేడు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రాలుగా మారుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పర్యాటకులు, ఉద్యోగార్థులు, వ్యాపారులు తాత్కాలికంగా బస చేయడానికి ఏర్పాటు చేసిన వసతి గృహాలు కొందరి నిర్లక్ష్యంతో దారి తప్పుతున్నాయన్న అపవాదు లేకపోలేదు. ఇటీవల పట్టణంలోని వైస్రాయ్ లాడ్జిలో ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన విధితమే. అంతేకాకుండా బాలికల పాఠశాల ను ఆనుకొని లాడ్జ ఉంది. అందులోనే ఫంక్షన్ హాల్ ఉండడంతో విద్యార్థులు శుభకార్యాల సమయంలో ఆ ఫంక్షన్ హాల్ నుండి వచ్చే శబ్దాలు విద్యార్థులను ఇబ్బందుల గురిచేస్తున్నాయి. పాఠశాల సమీపంలో ఉన్న ఫంక్షన్ హాల్, లాడ్జిని తొలగించాలని గతంలో ఫిర్యాదులు చేసిన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని పలువురు పేర్కొంటున్నారు.

### లాడ్జిలపై కొరవడిన నిఘా

లాడ్జీలు, హోటళ్ల నిర్వహణపై పర్యవేక్షణ చేయాల్సిన సంబంధిత శాఖలు తరచూ తనిఖీలు నిర్వహించాల్సి ఉండగా, ఆ దిశగా చర్యలు సక్రమంగా కనిపించడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అతిథుల వివరాలు నమోదు చేయడం, ఐడీ ప్రూఫ్ ధృవీకరణ, సీసీటీవీ వ్యవస్థల అమలు వంటి ప్రాథమిక నిబంధనలు చాలాచోట్ల కేవలం కాగితాలకే పరిమితమవుతున్నాయంటున్నారు.

### ఓయో లను తలపిస్తున్న హోటల్

గంటల వారీగా గదులు ఇవ్వడం, సరైన రికార్డులు లేకుండా వసతి కల్పించడం వంటి చర్యలు పెరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. కొందరు హోటల్ యజమానులు అధిక లాభాల కోసం నిబంధనలను పక్కనపెట్టి వ్యవహరిస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి.

### పుట్టగొడుగుల్లా కొత్త లాడ్జీలు

ఇటీవల కాలంలో పట్టణంలో చిన్నచిన్న లాడ్జీలు, హోటళ్లు వేగంగా పెరుగుతున్నాయి. అయితే వాటిలో అన్నీ అవసరమైన అనుమతులతోనే నడుస్తున్నాయా, భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అగ్నిమాపక, మున్సిపల్, పోలీస్ శాఖల అనుమతులు సక్రమంగా ఉన్నాయా అనే అంశంపై స్పష్టత లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితులు కొనసాగితే పట్టణ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలు చోటుచేసుకుంటే సామాజిక వాతావరణం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధికారులు చర్యలు చేపట్టాలి


లాడ్జీలు, హోటళ్లపై సమగ్ర తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు ఉన్నాయి. నిబంధనల అమలులో పారదర్శకత ఉంటేనే ఇటువంటి సమస్యలకు అడ్డుకట్ట పడుతుంది.

# భూ రిజిస్ట్రేషన్ చేసి నెలలు గడుస్తున్న. రాణి పట్టాదారు పాసు బుక్కులు

## ఆర్థికంగా నష్టపోతున్న రైతులు

**కాల్వ శ్రీరాంపూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

భూములు .తహసిల్దార్ కార్యాలయంలో.రిజిస్ట్రేషన్ చేసుకొని. నెలలు గరుస్తున్న. పట్టాదారు .పాసుపుస్తకాలు రాకపోవడంతో. ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని. రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు రుణాల కొరకు. బ్యాంకులకు వద్దకు వెళ్తే. పట్టాదారు ..పాసుబుక్కు. కావాలి అనే నిబంధన పెట్టడంతో. బ్యాంకు రుణాలు. పొందలేక .ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని. వ్యవసాయం చేయడానికి పెట్టుబడులు లేక. వ్యవసాయం చేయలేక పోతున్నామని. రైతులు. ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూములు రిజిస్ట్రేషన్ చేయడానికి డబ్బులు తీసుకుంటున్న ప్రభుత్వం. పట్టాదారు పాసుపుస్తకాలు. ఇవ్వకపోవడం. ఏమిటని. పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వం ది.రిజిస్ట్రేషన్ ఎందుకు చేస్తున్నట్లు .అని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి. రిజిస్ట్రేషన్ చేసిన వెంటనే. పట్టాదారు. పాసుపుస్తకాలు అందించాలని .రైతులు. ప్రభుత్వాన్ని. కోరుతున్నారు.



# హెపటైటిస్ బి టీకాను వైద్య సిబ్బంది తప్పకుండా తీసుకోవాలి

- **హెపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని ప్రారంభించిన డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రాజగోపాల్ రావు**
- **రేకొండ వైద్య శిబిరానికి అనూహ్యస్పందన**
- **వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకం**



**చిగురుమామిడి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించేందుకు హెపటైటిస్ బి టీకా వ్యాక్సిన్ ను వైద్య సిబ్బంది తప్పకుండా వేయించుకోవాలని డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ బి రాజగోపాల్ రావు తెలిపారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి హైపటైటిస్ బి టీకా కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్ఓ రాజగోపాల్ రావు మాట్లాడుతూ వైద్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ అత్యంత కీలకమని, హైపర్ టైటిస్ బి సంక్రమణ వ్యాధుల నుండి రక్షణ పొందేందుకు ఈ టీకాలను తప్పనిసారిగా తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు.పాఠశాలల పిల్లల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చిగురుమామిడి మండలంలోని జడ్పిహెచ్ఎస్,కేజీబీవీ పాఠశాలలను సందర్శించి దంత శిబిరాల నిర్వహణను పరిశీలించారు. విద్యార్థులకు దంత ఆరోగ్యంపై అవగాహన కల్పించి అవసరమైన చికిత్సలు అందించారు.రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,కలెక్టర్ పమేలా సత్పతి సూచనల మేరకు మండలంలోని రేకొండ సబ్ సెంటర్ లో స్పెషలిస్ట్ మెడికల్ క్యాంపును పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ మెడికల్ క్యాంపు ను డిప్యూటీ డిహెచ్ఎంఓ రాజగోపాల్ రావు సందర్శించి గ్రామాల్లో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపుల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వివిధ వైద్య నిపుణుల ద్వారా నాణ్యమైన సేవలు అందించినట్లు పేర్కొన్నారు. 257మందికి పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రేకొండ సర్పంచ్ అల్లెపు సంపత్,మండల వైద్యాధికారి సందీప్ రెడ్డి,ఉపసర్పంచ్ బిల్లా సంతోష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి గోదారి అజయ్,వార్డు సభ్యురాలు మ్యాకల ఈశ్వరవ్వ, ఏఎన్ఎం ధనలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



# సామాజిక తెలంగాణే లక్ష్యం

## ప్రధాన ప్రతిపక్షంగా జాగృతి: రూప్ సింగ్



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

రాష్ట్రంలో సబ్బండ వర్ణాల సాధికారత కోసం 'సామాజిక తెలంగాణ' నిర్మాణమే తమ పరమ లక్ష్యమని తెలంగాణ జాగృతి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్ రూప్ సింగ్ స్పష్టం చేశారు. జాగృతి అధినేత్రి కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోందని తెలిపారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా జాగృతి అధ్యక్షుడు కోదాటి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో రూప్ సింగ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని విస్మరించి ప్రచార ఆర్భాటాల్లో మునిగి తేలుతున్నాయని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. జాగృతి అధినేత్రి కవిత నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తున్నామని రూప్ సింగ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా జాగృతి వేగంగా ఎదుగుతోందని, గ్రామస్థాయి నుంచి పట్టణాల వరకు పార్టీకి ఆదరణ పెరుగుతోందని తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో జాగృతి బలపరిచిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థులకు ప్రజలు విజయం కట్టబెట్టడం శుభపరిణామమని అన్నారు. ఇదే ఉత్సాహంతో రాబోయే జెడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి పెద్దపల్లి జిల్లాలో అధిక స్థానాల్లో జాగృతి అభ్యర్థులను గెలిపించాలన్నారు. జిల్లాలోని 13 మండలాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా సమర్థులైన అభ్యర్థులను ఎంపిక చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్‌కు చెందిన యువ న్యాయవాదులు కరుణాకర్, ప్రశాంత్ జాగృతి పార్టీలో చేరగా, వారికి పార్టీ కండువా కప్పి రూప్ సింగ్ ఆహ్వానించారు. సమావేశంలో కేంద్ర కార్యాలయ కార్యదర్శి పొన్నమనేని బాలాజీ రావు, నాయకులు బొంగాని శంకరయ్య, సలేంద్ర కొమరయ్య, ఆవుల రాజేష్ యాదవ్, నిట్టూరి కవితరాజు తదితరులు పాల్గొన్నారు.

# ముస్తాబాద్ గ్రామసభలో ప్రజల ఆగ్రహం

## అధికారుల మౌనంపై అసంతృప్తి



**ముస్తాబాద్, ఫిబ్రవరి 20 ( ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్ మండలంలో సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో తొలి గ్రామసభ నిర్వహించగా, ప్రజలు తమ సమస్యలను అధికారుల ముందుకు తీసుకువచ్చి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామసభలో ప్రజల సమస్యలకు అధికారులు సరైన సమాధానాలు ఇవ్వకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న పలు అక్రమాలు, పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం, అభివృద్ధి పనులలో లోపాలు వంటి అంశాలు సభలో ప్రధానంగా చర్చకు వచ్చాయి. ముఖ్యంగా ఇందిరమ్మ స్థలాల కబ్జాలు, అక్రమ కట్టడాలు, సెట్‌బ్యాక్ నిబంధనలు పాటించకుండా కొనసాగుతున్న కొత్త నిర్మాణాలపై గ్రామస్తులు అధికారులను నిలదీశారు. నోటీసులు ఇచ్చినా నిర్మాణాలు ఆగకపోవడంపై ప్రజలు ప్రశ్నించగా అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వలేకపోయారని గ్రామస్తులు తెలిపారు.గ్రామసభలో ప్రజలు లేవనెత్తిన సమస్యలకు పంచాయతీ కార్యదర్శి స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రతి ప్రశ్నకు సర్పంచ్ మాత్రమే సమాధానం ఇవ్వడం, "తదుపరి గ్రామసభలో పరిశీలిద్దాం" అనే సమాధానం రావడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేశారు.సమస్యలకు తక్షణ పరిష్కారం చూపకపోవడం వల్ల కొందరు గ్రామస్తులు మధ్యలోనే సభను వీడి వెళ్లినట్లు తెలిసింది. సభ ప్రారంభం నుంచి ముగింపు వరకు కార్యదర్శి మౌనంగా ఉండటం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది. గ్రామసభలో అధికారులు నమోదు చేసిన విషయాలను అధికారికంగా ఇవ్వలేమని చెప్పడం కూడా ప్రజల్లో మరింత అసహనాన్ని కలిగించింది. ప్రజలు తమ సమస్యలు చెప్పినా అధికారులు స్పందించకపోవడం వల్ల గ్రామసభల అసలు ఉద్దేశ్యం దెబ్బతింటుందని గ్రామస్తులు, నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# మార్చి 1లోపు మైనారిటీ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు అర్హులైన మైనారిటీ అభ్యర్థులు మార్చి 1లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పి. నరేష్ కుమార్ నాయుడు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిరుద్యోగ మైనారిటీ యువత సాధికారత కోసం ఈ-స్కూటర్ల పంపిణీ పైలట్ ప్రాజెక్ట్ అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎంపికైన అభ్యర్థులకు రూ.1.50 లక్షల విలువైన ఈ-స్కూటర్‌ను 80 శాతం సబ్సిడీతో అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి ముస్లిం, సిక్కు, బౌద్ధ, జైన, పార్శీ మైనారిటీ వర్గాలకు చెందిన 21 నుంచి 40 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన పురుషులు అర్హులని తెలిపారు. అభ్యర్థులు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండడంతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలు మించకూడదని సూచించారు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని పేర్కొన్నారు. అలాగే ముస్లిం తుర్క కాష పథకం కింద అర్హులైన అభ్యర్థులకు ఉచిత టూల్‌కిట్లు, జనరేటర్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ పథకానికి 21 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు గల తుర్క కాష ముస్లింలు అర్హులని, సంబంధిత కమ్యూనిటీ ధృవీకరణ పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని వివరించారు. ఈ రెండు పథకాలకు సంబంధించిన దరఖాస్తులను మార్చి 1, 2026లోపు ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేసి అవసరమైన పత్రాలను సంబంధిత ఎంపీడీవో లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయాల్లో సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు పెద్దపల్లి ఐడీఓసీ భవనంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయం (రూమ్ నెం.232)ను సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి తెలిపారు.

# వివాహా వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ముత్తరం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**

మండలంలోని రామకృష్ణపూర్ గ్రామ సర్పంచ్ తాని ప్రభాకర్ కుమారుడు ప్రవీణ్-అక్షయ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరుల ను ఆశీర్వదించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎక్స్ జడ్పీటీసీ చొప్పరి సదానందం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ మాజీ జడ్పీటీసీ నాయిని జగన్మోహన్ రావు మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి అరెల్లి కిరణ్, పారుపల్లి సర్పంచ్ చొప్పరి సంపత్ఈ కార్యక్రమంలో వారివెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఆశీర్వదించారు.



# విదేశీ ఉద్యోగాల పేరుతో మోసం చేసే వారిపై చర్యలు

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

విదేశీ ఉద్యోగాల పేరిట యువతను మభ్యపెట్టి మోసం చేసే వారి పట్ల కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు ,జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీఅశోక్ కుమార్ మాట్లాడుతూ.. ఇటీవల లావోస్ దేశంలో సైబర్ ఫ్రాడ్ ఉద్యోగాల పేరుతో యువతను అక్రమంగాతరలించి మోసాలకు పాల్పడిన 4 గురి అరెస్ట్ చేశామని, వారి నుండి నాలుగు సెల్ ఫోన్లు, కీలక పత్రాల స్వాధీన



పరుచుకున్నామన్నారు, విదేశీ ఉద్యోగాల పేరిట యువకుల నుండి పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుని బలవంతంగా సైబర్ మోసాలు చేయించినట్టు వెలుగులోకి వచ్చిందని,విదేశీ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు , యువతను మోసం చేసి లావోస్ దేశానికి అక్రమంగా తరలించిన నిందితుల వివరాలు వెల్లడించారు, నలుగురు నిందితులైన , విజయేందర్(మల్లాపూర్), మీసాల రాజశేఖర్ , (సారంగాపూర్),దండుగుల కళ్యాణ్ రమేష్(రంగపేట ), శ్యామ్ రావు రాజశేఖర్ (ధర్మపురి),రాజు(వైజాగ్,) ప్రస్తుతం లావోస్‌లో ఉన్నాడు) లనుఅరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు...

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**శంకరపట్నం, ఫిబ్రవరి 19 (ప్రజాజ్యోతి):**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నం రైతు వేదికలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం రోజున అర్హులైన లబ్ధిదారులకు సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. మరియు చింతలపల్లె మరియు ముత్తారం నూతన గ్రామపంచాయతీ ఓపెనింగ్ చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, సర్పంచ్ గోదారి రాజేంద్రప్రసాద్, మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్, టీపీసీసీ సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా, నియోజకవర్గ, మండల,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# ఐఎన్‌టీయూసీ ఉమ్మడి రాష్ట్రాల కార్యదర్శిగా తిరుపతి

## నియమించిన జాతీయ అధ్యక్షుడు డా.జి.సంజీవరెడ్డి

**ఎన్టీపీసీ, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**



జాతీయ కార్మిక సంఘం (ఐఎన్‌టీయూసీ) తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కార్యదర్శిగా రామగుండం ప్రాంతానికి చెందిన పూసాల తిరుపతి నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి.సంజీవరెడ్డి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు ఆర్.డి.చంద్రశేఖర్, వి.భాస్కర్‌రెడ్డి, నాయకులు జనక్ ప్రసాద్, బాబర్ సలీం పాషా, సత్యజిత్ రెడ్డి, విజయ్ కుమార్ యాదవ్, నాగన్న గౌడ్‌లకు తిరుపతి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, సంఘం బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి రాష్ట్రాల బాధ్యతలు అప్పగించడంపై స్థానిక కార్మిక నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# ఆయిల్ పామ్ పంటపై అవగాహనా



**గొల్లపెల్లి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ):**

మండలం లోని వెంగలాపూర్ గ్రామం ఉద్యానవన శాఖ, లోహియా ఎడిబుల్ ఆయిల్స్ కంపెనీ ఆధ్వర్యలో రైతులకు ఆయిల్ పామ్ పంటపై అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధర్మపురి ఉద్యానవన అధికారి అర్చన మాట్లాడుతూ ఆయిల్ పామ్ మొక్క నాటిన 3 సంవత్సరాలనుండి దిగుబడి ప్రారంభమై 30 సంవత్సరాల వరకు కొనసాగునని తెలిపారు. మొక్కలను 90% సబ్సిడీ పై 20 రూ./- లకే ఇస్తున్నామని, డ్రిప్ పై 80%-100% సబ్సిడీ అందిస్తున్నామని, ప్రతి ఎకరానికి 4200/- సంవత్సరానికి చొప్పున 4 సంవత్సరాల వరకు నిర్వహణ ఖర్చులు చెల్లిస్తున్నామని, జిల్లాలో ఇప్పటివరకు 5000 ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు ఉన్నాయని, వరి పంటతో పోలిస్తే అకాల వర్షాలు, వడగళ్ళ వానలవల్ల నష్టం ఉండదని, కోతుల బెడద ఉండదని,1993 ఆయిల్ పామ్ చట్టం ప్రకారం గెలలను ప్రభుత్వం నిర్దారించిన రేట్ కు కంపెనీ కొనుగోలు చేస్తుందని తెలిపారు. సర్పంచ్ మేడిపల్లి రాంరెడ్డి , సత్తయ్య, శంకరయ్య, లక్ష్మిరెడ్డి మధు తిరుపతి రాజు మల్లేష్ దర్శన్ ఉద్యాన విస్తరణ అధికారి వంశీ కృష్ణ , లోహియా ఏడీబిల్ అయిల్ ఫీల్డ్ ఆఫీసర్ సంజీవ్ పాల్గొన్నారు.

## కొత్త వరి వంగడాలపై అవగాహన



**కథలాపూర్, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**
వ్యవసాయశాఖ శాస్త్రవేత్తలు ప్రజాదరణ కలిగిన కొత్తరకం వరి వంగడాలు తయారు చేశారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్ కుమార్ అన్నారు. కథలాపూర్ మండల వ్యవసాయ అధికారి యోగిత ఆధ్వర్యంలో శుక్రవారం బొమ్మెన రైతువేదిక కేంద్రంలో నూతన వరి వంగడాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో రైతులు బొమ్మెన గ్రామ సర్పంచ్ చిందం సుధాకర్, ఉపసర్పంచ్ పిడుగు తిరుపతి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితీ నాగరాజు, ఏ.ఈ.ఓ మౌనిక గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి



**కథలాపూర్, ఫిబ్రవరి 20(ప్రజాజ్యోతి):**
మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి మూలస్తంభమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండలంలోని తాండ్రియాలలో ప్రభుత్వ నిధులు రూ.30లక్షలతో నిర్మించనున్న మూడు వీవోఏ భవనాలకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాలు గ్రామీణ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు, స్వయం ఉపాధి కార్యక్రమాలకు ప్రత్యేక భవనాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళా సంఘాల బలోపేతానికి కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, సర్పంచ్ జంగ శివాని రంజిత్, ఉపసర్పంచ్ జనార్దన్ రెడ్డి, మార్కెట్ చైర్మెన్ నారాయణ రెడ్డి, పీసీసీ తోటల అంజయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు కృష్ణ చారి, హరిప్రసాద్, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## పరామర్శ

**కోనరావుపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
కోనరావుపేట మండలం ధర్మారం గ్రామానికి చెందిన మల్లబోయిన మహేష్ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, అలాగే తంగళ్ళపల్లి లింగయ్య అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహా రావు పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, మాజీ ఎంపీపీ చంద్రయ్య గౌడ్ సీనియర్ నాయకులు పొన్నం పర్శరాములు, నాగుల రాజు, సిద్ధంశెట్టి శ్రీనివాస్ గుప్తా, మాజీ ఎంపీటీసీ బొడ్డు చంద్రయ్య , కొమ్ము ఎల్లయ్య, గంగుల ప్రశాంత్, పొట్లపెల్లి గోపాల్ రావు, శివ తేజ తదితరులు ఉన్నారు.



# వెన్నెముక శస్త్రచికిత్సల్లో విప్లవాత్మక మార్పులు

### అత్యాధునిక పద్ధతులతో వైకల్య సవరణ
### స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ



**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
వెన్నెముక సమస్యలు, వైకల్యాల సవరణలో అత్యాధునిక మినిమల్లీ ఇన్వాసివ్ సాంకేతికతతో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని ప్రముఖ స్పైన్ సర్జన్ డాక్టర్ మధుకిరణ్ యార్లగడ్డ తెలిపారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 12 ఏళ్లకు పైగా అనుభవం కలిగిన ఆయన, సింగపూర్‌లోని ఎన్ యూహెచ్ఎస్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో శిక్షణ పొందినట్లు పేర్కొన్నారు. స్కోలియోసిస్ (వెన్నెముక వంకర) వంటి సంక్లిష్ట సమస్యలకు భారతదేశంలో అతికొద్ది మంది మాత్రమే చేసే వెర్టెబ్రల్ బాడీ టెదరింగ్ (వీబీటీ), యాంటీరియర్ స్కోలియోసిస్ కరెక్షన్ ( ఏఎస్ సీ) వంటి శస్త్రచికిత్సలను తాము విజయవంతంగా నిర్వహిస్తున్నామని వివరించారు. 3ఐ ఇమేజింగ్, ఏఐ , ఆధారిత ప్లానింగ్ ద్వారా వెన్నెముక సహజ కదలికలు దెబ్బతినకుండా 70 శాతానికి పైగా వంకరను సరిచేయవచ్చని తెలిపారు.

### తక్కువ కోత.. త్వరితగతిన కోలుకునే అవకాశం

యూనిపోర్టల్ ఎండోస్కోపిక్ సిస్టమ్స్ ద్వారా వేలిముద్ర పరిమాణంలో ఉండే చిన్న కోతతోనే డిస్క్ సమస్యలు, నరాలు నొక్కబడటం వంటి వ్యాధులకు చికిత్స అందిస్తున్నామని చెప్పారు. ఈ పద్ధతిలో రక్తస్రావం 90 శాతం వరకు తగ్గుతుందని, ఇన్ఫెక్షన్ల భయం ఉండదని పేర్కొన్నారు. దీనివల్ల రోగులు శస్త్రచికిత్స జరిగిన రోజే డిశ్చార్జి అయ్యి, కొద్ది వారాల్లోనే సాధారణ పనుల్లో చేరవచ్చని వివరించారు. గతంలో విఫలమైన సర్జరీలను సరిచేయడం వెన్నెముక కణితులు , తీవ్ర గాయాలకు న్యూరో మానిటరింగ్ పద్ధతిలో అత్యంత భద్రంగా చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. రోగుల జీవన నాణ్యతను పెంచడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధులు సింహరాజు శ్రీనివాస్, శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

## ముద్రా రుణాలపై అవగాహన సదస్సు

**పెద్దపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర స్థాయి ప్రాజెక్ట్ 'రాంప్' కార్యక్రమంలో భాగంగా ప్రధాన్ మంత్రి ముద్రా యోజనపై ఒకరోజు అవగాహన కార్యక్రమం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో నిర్వహించారు. జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) ఆధ్వర్యంలోని ఎంట్రప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ప్రస్తుత ఎంఎస్ఎంఈ యూనిట్ల ప్రతిని ధులు, స్వయం ఉపాధి ప్రారంభించదలచిన ఔత్సాహికులు, యువత పాల్గొని ముద్రా రుణాల విభాగాలు, అర్హత ప్రమాణా లు, బ్యాంకు రుణాలు పొందే విధానంపై అవగాహన పొందా రు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కీర్తి కాంత్, బ్యాంకింగ్ ఫైనాన్షియల్ లిటరసీ సెంటర్ ప్రతినిధి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక అవగాహన ప్రాముఖ్యతపై వివరించారు. శిక్షకులుగా సంతోష్, విజయ్ ముద్రా యోజనకు సంబంధించిన అంశాలను పాల్గొనే వారికి వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఈడీసీ మేనేజర్ హరీష్, అసిస్టెంట్ మేనేజర్ రవికుమార్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.ఈ అవగాహన కార్యక్రమం ద్వారా జిల్లా యువత, చిన్న వ్యాపారుల్లో స్వయం ఉపాధిపై ఆసక్తి పెంపొం దించడం, సంస్థాగత రుణాల వినియోగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

### తాళాలు వేసున్న ఇండ్లను అదనుగా చూసి
## చోర బడుతున్న దొంగలు

### దొంగల బేడదలతో భయభ్రాంతుల్లో ప్రజలు



**ముత్తారం, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
మండలంలో ని ఒడేడు గ్రామంలో కజ్జం రమణయ్య చిరు దుకాణ వ్యాపారి ఇంట్లో చొరబడిన దొంగలు.. రమణయ్య దుకాణం వ్యాపారి రెండు రోజుల క్రితం బంధువుల సంవత్సరీకా కార్యక్రమానికి హాజరుకావడానికి తాళం వేసి వెళ్లారు శుక్రవారం నాడు రెండు రోజులకు తిరిగి వచ్చి చూడగా వెనక తలుపులు బేడాలు పగలగొట్టి ఇంటిలో చెరబడి నగదు రూపాయలను ఎత్తుకెళ్లినట్లు బోరున విలపిస్తూ తెలిపారు. వెంటనే ముత్తారం పోలీస్ వారికి సమాచారం అందించారు పోలీసు వారు వచ్చి పరిశీలించారు. గత నాలుగు నెలల క్రితం ఇదే గ్రామానికి చెందిన చకిలం రమణయ్య అనే చిరు వ్యాపారి ఇంట్లో ఇంటి వెనకాల తలుపులు బేడాలు పగల కొట్టి నగదు రూపాయలను ఎత్తుకెళ్లారు. అట్లాగే సుధాడి జగ్గారావు ఇంటి తాళాలు వేసి బంధువుల ఇంటికి పోయి వచ్చి చూడగా ఇదే సంఘటన జరిగింది. మండల కేంద్రంలో ఓరుగంటి రవీందర్రావు ఇంటి కి తాళాలు వేసి ఊరికి వెళ్లి వచ్చి చూడగా ఇదే సంఘటన రిపీట్.. ఓడేడు గ్రామానికి చెందిన వేరే ఇంట్లో కూడా గత నాలుగు రోజుల క్రితం అర్ధరాత్రి చొరబడినట్లు విశ్వాసనీయ సమాచారం.. ఇండ్లకు తాళలు వేసి ఉండటాన్ని గమనించిన దొంగలు ఇదే అదునుగా భావించి తాళం పగలగొట్టి ఇళ్లల్లో చొరబడుతుంటే మండల ప్రజలు ఊరికి వెళ్లాలి అంటేనే జంకుతున్నారు. ఇకనైనా దొంగతనాలపై పోలీసు వారు మెగా నీతికాలతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పోలీసువారి ని వివరణ కోరగా. రంగంలోకి దిగి ఇచ్చిన సమాచారశీ మేరకు క్లూస్ టీంల తో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు..

# పేదల సొంతింటి కలను నిజం చేయడమే లక్ష్యం


### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**కొనరావుపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):**
పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఇంది రమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు..ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే మామిడిపల్లి గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. గౌడ కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న కటమయ్య కీట్లను(సేఫ్టీ మోకులు) పంపిణీ చేశారు. పేదల సొంతింటి కలను నిజం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్ గుప్తా, మండల అధ్యక్షులు పాషా,సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, మాజీ జెడ్పిటిసి బండ నరసయ్య యాదవ్, గొట్టే రుక్మిణి, మాజీ సర్పంచ్ కచ్చుకాయల బాలరాజు, ఎంపీడీవో స్నిగ్ధ తహసిల్దార్ వరలక్ష్మి నీరటి సంజీవ్ , సుంకరి మహేష్ , తదితరులు ఉన్నారు

# ప్రారంభోత్సవానికే పరిమితమా..?

- నాచుపల్లిలో నిరుపయోగంగా గ్రంథాలయం
- మూడేళ్లుగా తాళం
- లక్షల ప్రజాధనం వృథా
- అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం
- వినియోగంలోకి తేవాలని డిమాండ్






కొడిమ్యాల,ఫిబ్రవరి 20,(ప్రజాజ్యోతి): గ్రామ ప్రజలకు జ్ఞానాన్ని అందించాలనే లక్ష్యంతో నిర్మించిన గ్రంథాలయం మూడేళ్లుగా తాళం వేసి నిరుపయోగంగా మారింది. జగిత్యాల





జిల్లా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో లక్షల రూపాయల ప్రజాధనంతో గ్రంథాలయ భవన నిర్మాణం పూర్తిచేసి గతంలో అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ప్రారంభం చేసినప్పటికీ, ఇప్పటివరకు ప్రజల వినియోగంలోకి తీసుకురాలేదు. పుస్తకాల సరఫరా, సిబ్బంది నియామకం, మౌలిక వసతుల కల్పనలో తీవ్ర జాప్యం జరుగుతుండటంతో గ్రంథాలయం మూతపడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు, నిరుద్యోగ యువత, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు ఈ గ్రంథాలయంపై ఆశలు పెట్టుకున్నా అవి నెరవేరక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల కోసం నిర్మించిన గ్రంథాలయం ఇలా ఉపయోగం లేకుండా ఉండటం దురదృష్టకరమని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన ఏర్పాట్లు చేసి గ్రంథాలయాన్ని వినియోగంలోకి తేవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### భవనం ఉంది...ఉపయోగం లేదు



"పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు గ్రంథాలయం ఎంతో అవసరం. కానీ ఇక్కడ భవనం తప్ప ఉపయోగం లేదు. అధికారులు స్పందించకపోతే మా భవిష్యత్తే ప్రశ్నార్థకంగా మారుతుంది."

–కొత్తూరి శ్రీకాంత్, నాచుపల్లి గ్రామస్తుడు

## మహిళా శిశు సంక్షేమంపై అవగాహన



సుల్తానాబాద్ , ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): మొదటి విడత వార్డు సభ్యుల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజున మహిళా శిశు సంక్షేమ అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంబంధిత శాఖ అధికారుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈవో కె. నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ మహిళలు, బాలింతల ఆరోగ్యం కాపాడటం ప్రభుత్వ ప్రాధాన్యమని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ చేసి తల్లి శిశు ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. గృహహింస, వేధింపులకు గురయ్యే మహిళలు, బాలికల రక్షణ కోసం 'సఖి' కేంద్రాలు ఏర్పాటు చేసి న్యాయ, మానసిక సహాయం అందిస్తున్నట్లు వివరించారు. అనాధ పిల్లలకు హాస్టల్ వసతి కల్పిస్తూ విద్యాభ్యాసానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తున్నదన్నారు. ఆడపిల్లల పట్ల ఎలాంటి వివక్ష చూపకుండా ఉన్నత విద్యలు అభ్యసించేలా గ్రామ స్థాయిలో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఉపసర్పంచులు, వార్డు సభ్యులకు సూచించారు. ప్రతి వార్డు స్థాయిలో ఉన్న సమస్యలను గుర్తించి గ్రామపంచాయతీ ద్వారా వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివ్యదర్శన్‌రావు, మండల పంచాయతీ అధికారి మౌనిక, అదనపు సీడీపీఓ, అంగన్వాడీ సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయానికి లక్ష విరాళం అందించిన సర్పంచ్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): ఎల్లారెడ్డిపేట మండలం లోని పదిర గ్రామంలోని ఎల్లమ్మ దేవాలయం గౌడ సంఘం నిర్మిస్తుంది. దానికి తనవంతుగా పదిరా గ్రామ సర్పంచి బోనాల మనమ్మ కొడుకు సాయి కలిసి లక్ష రూపాయల గౌడ సంఘానికి అందజేశారు .వారిని గౌడ సంఘం సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు మద్దుల బుగ్గారెడ్డి, రామచంద్రారెడ్డి , రెడ్డి, బోడ ఎల్లయ్య ,కోల రంగయ్య గౌడ్, వెంకట స్వామి గౌడ్ , తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మల్లేశం గౌడ్ పాల్గొన్నారు.



## తుంగూరులో ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశం

బీర్ పూర్, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి ): బీర్ పూర్ మండలంలోని తుంగూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ప్రాథమిక స్థాయి కాంప్లెక్స్ సమావేశాన్ని జగిత్యాల జిల్లా విద్యాధికారికె. రాము, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్‌చంద్రశేఖర్ సందర్శించారు. ఎఫ్.ఎల్.ఎస్‌పై దిశానిర్దేశం మూడవ తరగతి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను



మెరుగుపరచడానికి నిర్వహించిన మాక్ టెస్టుల ఫలితాలను ఈ సందర్భంగా విశ్లేషించారు. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి ఫౌండేషనల్ లిటరసీ స్టడీపరీక్షలో జిల్లా విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేలా పాఠశాల స్థాయిలో ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డీఈఓ సూచించారు. అనంతరం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్నిసందర్శించి, అక్కడ విద్యార్థులకు అందుతున్న వసతులపై ఆరా తీశారు. బోధన పరిశీలన కాంప్లెక్స్ సమావేశంలో ప్యానెల్ బోర్డుల వినియోగం మరియు ఉపాధ్యాయులు రూపొందించిన నమూనా ప్రశ్నాపత్రాలను పరిశీలించి, వారి పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిసిరుప నాగభూషణం, తుంగూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు మరియు సీఆర్పీలు పాల్గొన్నారు.



## పీఎంశ్రీ స్కూళ్లలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి): జిల్లాలో పీఎంశ్రీ కింద ఎంపిక అయిన స్కూళ్లలో మొదలు పెట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పీఎంశ్రీ కింద ఎంపిక అయిన విద్యాలయాల్లో చేపట్టిన అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయంలో శుక్రవారం జిల్లా విద్యాధికారి, టీజీఈడబ్ల్యూఐడీసీ అధికారులతో ఇంచార్జి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. పీఎంశ్రీ కింద జిల్లాలో మొత్తం 16 విద్యాలయాలు ఎంపిక అయ్యాయని, వాటిలో అదనపు తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్ లు, సైన్స్ ల్యాబ్ లు, లైబ్రరీలు, వర్షం నీరు ఇంకుడు గుంతలు ఇతర నిర్మాణాలు ఉన్నాయని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. పీఎంశ్రీ కింద ఎంపికైన విద్యాలయాల్లో ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆయా స్కూళ్లలో పనులను జిల్లా విద్యాధికారి పరిశీలించాలని ఆదేశించారు. కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో చేపట్టిన పనులను పూర్తి చేయాలని సూచించారు. సమీక్షలో జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, టీజీఈడబ్ల్యూఐడీసీ డీఈ సత్యనారాయణ రావు, ఏఈలు నాగరాజు, అశోక్ కుమార్, అధికారులు తదితరులు ఉన్నారు.

## అంగన్వాడి టీచర్ పై ఎస్సీ ఎస్టీ కేసు

ఫిబ్రవరి 20 (ప్రజాజ్యోతి):



ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన కొంపెల్లి విద్వాన్ అనే విద్యార్థిని వెంకటాపూర్ అంగన్వాడీ టీచర్ సర్వాజీ రాని అకారణంగా కొట్టడంతో రాష్ట్ర వ్యాప్తంగా తీవ్ర సంచలనం సంఘట సృష్టించిన విషయము పాఠకులకు తెలిసిందే పోలీసుల దర్యాప్తులో కొంపెల్లి విద్వానలను కొట్టినట్లు తేలడంతో పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

## రక్తదానం చేసిన యువకుడు చిట్యాల మహేష్‌కు ప్రశంసలు

మెట్ పల్లి, ఫిబ్రవరి 20,(ప్రజా జ్యోతి):



ఆదిత్య హాస్పిటల్ కోరుట్లలో చికిత్స పొందుతున్న విజయ అనే మహిళకు అత్యవ సరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. రక్తదాత కోసం ఆందోళనగా వెతుకుతున్న కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్‌ను సంప్రదించారు. సమాచారం అందుకున్న వెంటనే మెట్పల్లి పట్టణానికి చెందిన ఎం ఎం ఎం సెల్ పాయింట్ నిర్వాహకుడు, సామాజిక సేవకుడు చిట్యాల మహేష్ స్పందించి, ఆలస్యం చేయకుండా బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఆయన సమయానికి స్పందించడంతో బాధితురాలికి అవసరమైన చికిత్స అందింది. గమనార్హంగా, వారం రోజుల క్రితమే మహేష్ స్వయంగా ఫోన్ చేసి, తాను రక్తదానం చేసి మూడు నెలలు పూర్తయ్యాయని, ఎవరికైనా ఓ పాజిటివ్ రక్తం అవసరమైతే తెలియజేయాలని కోరినట్లు తెలిసింది. ఇప్పటివరకు ఆయన 14 సార్లు రక్తదానం చేయగా, 4 సార్లు ప్లేట్లెట్స్ దానం చేశారు. అత్యవసర సమయంలో స్పందించిన చిట్యాల మహేష్‌ను బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్, సాగర్, బాధితురాలి కుటుంబ సభ్యులు, స్నేహితులు అభినందిం చారు. సమాజానికి ఆదర్శంగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న మహేష్ వంటి యువకులు మరెందరో ముందుకు రావాలని స్థానికులు అభిప్రాయపడ్డారు.